ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.06.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య ఆర్థిక , పారిశ్రామిక సహకారం మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పలువురు పారిశ్రామిక వేత్తలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఫారిస్ లో సమావేశమవుతారు.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల పర్యటన కోసం ఈరోజు మధ్యప్రదేశ్ , ఇండోర్ చేరుకున్నారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో గత 12 ఏళ్ల పాలన ఒక స్వర్ణయుగంలా నడిచిందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు.

4. వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనను యువతే ముందుండి నడిపిస్తున్నారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సూఖ్ మాండవీయ చెప్పారు.

## PM PARIS VISIT

భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్య ఆర్థిక, పారిశ్రామిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పారిస్‌లో ఫ్రెంచ్ వ్యాపారవేత్తలతో ఈరోజు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహిస్తారు. ఈ పర్యటనలో భాగంగా మోదీ సెయింట్-గోబైన్ ఛైర్మన్, సీఈఓ బెనాయిట్ బాజిన్‌తో సమావేశమై పర్యావరణ అనుకూల ఉత్పాదకత , స్థిరమైన మౌలిక సదుపాయాల కల్పనపై చర్చిస్తారు. ఆ తర్వాత స్మార్ట్ మొబిలిటీ , రైల్వే రంగాన్ని అత్యాధునికంగా తీర్చిదిద్దే అంశాలపై సహకారం కోసం ఆల్స్టోమ్‌సీఈఓతో సమావేశమవుతారు.

మిస్ట్రల్ AI కో-ఫౌండర్, సీఈఓ ఆర్థర్ మెన్ష్ తో కృత్రిమ మేధస్సు , సరికొత్త ఆవిష్కరణలు , బాధ్యతాయుతమైన AI పాలన వంటి కీలక అంశాలపై సంభాషిస్తారు. చివరగా CMA CGM గ్రూప్ చైర్మన్, సీఈఓ రొడోల్ఫ్ సాడేతో సమావేశమై సముద్ర వ్యాపారం , ఓడరేవుల ఆధునీకరణపై చర్చలు జరుపుతారు.

NSD

**PM - PARIS VISIT**

అంతకుముందు, నిన్న రాత్రి పారిస్ చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి నరేంద్రమోదీ వివాటెక్ 2026 సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సు ఐరోపాలోనే అతిపెద్ద టెక్నాలజీ, స్టార్టప్ ఈవెంట్. ఈ వేదికపై భారత్ లో వేగంగా వృద్ధి చెందుతున్న ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థ , సాంకేతిక పురోగతిని మోదీ ప్రముఖంగా ప్రస్తావించనున్నారు. అలాగే , ప్రవాస భారతీయుల కోసం ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నరేంద్ర మోదీ ప్రసంగిస్తారు.

NSD

**PM - SUBHASHITAM**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు సామాజిక మాధ్యమ వేదికగా ఒక సంస్కృత సుభాషితాన్ని పంచుకుంటూ, మానవ జీవితానికి అవసరమైన విలువల గురించి వివరించారు. నిజాయితీ, సత్యాన్ని అనుసరించే వారిని సంపద వెతుక్కుంటూ వస్తుందని , స్వార్థం లేని సేవ చేసే వారికి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. నిరంతర సాధన ద్వారానే జ్ఞానం సిద్ధిస్తుందని తెలిపారు. ఈ విలువలు వ్యక్తుల వ్యక్తిత్వ నిర్మాణంలో, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని నరేంద్రమోదీ స్పష్టం చేశారు.

NSD

**DAY PREZ - MP/ODISHA VISIT (EARLY)**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు ఉదయం మధ్యప్రదేశ్ లోని ఇండోర్ చేరుకున్నారు. దేవి అహిల్యాబాయి హోల్కర్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, గవర్నర్ మంగుభాయ్ పటేల్ రాష్ట్రపతికి స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి మధ్యప్రదేశ్‌లోని బెతుల్‌లో గిరిజన సమాజ సాధికారతపై జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. రేపు అంతర్జాతీయ సికిల్ సెల్ అనీమియా దినోత్సవ వేడుకలకు , అలాగే జూన్ 21న జబల్‌పూర్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు హాజరవుతారు. రాణి దుర్గావతి విశ్వవిద్యాలయం 36వ కాన్వొకేషన్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన అనంతరం , కునో నేషనల్ పార్క్ ను సందర్శించి తిరిగి న్యూఢిల్లీ చేరుకుంటారు.

NSD

**SHAH-HERITAGE**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో గత 12 ఏళ్ల పాలన అభివృద్ధి, వారసత్వాల కలయికతో ఒక స్వర్ణయుగంగా న డిచిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ఈ కాలంలో శ్రీరామ జన్మభూమి మందిరం , కాశీ విశ్వనాథ్ కారిడార్ , ఉజ్జయిని మహాకాల్ లోక్ నిర్మాణాలు జరిగాయని, అదే సమయంలో మేక్ ఇన్ ఇండియా , ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు దేశ అభివృద్ధికి అపూర్వమైన వేగాన్ని ఇచ్చాయని తెలిపారు. కోటి రికార్డుల డిజిటలైజేషన్ , 668 పురాతన కళాఖండాల పునరుద్ధరణ , 11 గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంల ఏర్పాటు, 11 భారతీయ భాషలకు ప్రాచీన భాషా హోదా కల్పించడం జరిగిందని అమిత్ షా వివరించారు.

NSD

**DELHI-CAMPS**

న్యూఢిల్లీలో మూడు రోజుల పాటు జరిగే ప్రజా సంక్షేమ శిబిరాలను ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఈరోజు ప్రారంభించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని 12 ఏళ్ల విశ్వాసం , వికాసం, జనకల్యాణం స్ఫూర్తితో ఈ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా

ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ ... రాజధాని అంతటా మొత్తం 42 ప్రాంతాలలో ఈ సంక్షేమ శిబిరాలను ప్రభుత్వం నిర్వహి స్తుందని వెల్లడించారు. ఢిల్లీ పౌరులు తమకు అర్హత ఉన్న వివిధ కేంద్ర , ఢిల్లీ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని , ప్రయోజనాలను ఒకే చోట పొందేందుకు ఇవి ఉపయోగపడతాయని రేఖా గుప్తా పేర్కొన్నారు.

**BYTE-REKHA GUPTA**

ఢిల్లీ వాసులందరూ తమకు సమీపంలోని ప్రజా సంక్షేమ శిబిరాన్ని సందర్శించి , ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేఖా గుప్తా పిలుపునిచ్చారు.

NSD

**RAJNATH-YIL FOUNDATION STONE**

నాగ్‌పూర్‌లోని అంబఝరి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి చెందిన యాంత్ర ఇండియా లిమిటెడ్ లో 10 వేల టన్నుల అల్యూమినియం ఎక్స్ ట్రూషన్ ప్రెస్‌కు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రేపు శంకుస్థాపన చే స్తారు. రక్షణ , అంతరిక్ష రంగాల అవసరాలను తీర్చడానికి అవసరమైన అల్యూమినియం మిశ్రమ ఎక్స్ ట్రూషన్‌లను తయారు చే స్తుంది. అల్యూమినియం భాగాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆత్మనిర్భర్ భారత్ విజన్‌లో భాగంగా స్వదేశీ తయారీకి ఈ ప్రాజెక్ట్ ఎంతగానో తోడ్పడుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**MADAVIYA- ARTICLE**

వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనను యువతే ముందుండి నడిపిస్తుందని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ అన్నారు. ఈరోజు ఒక జాతీయ దినపత్రికలో రాసిన వ్యాసంలో దేశ యువతను అమృత తరంగా అభివర్ణించారు. గడిచిన దశాబ్ద కాలంలో విద్య , నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, క్రీడలు, ఆరోగ్యం, సామాజిక భాగస్వామ్యం వంటి

రంగాలలో మన దేశం యువతకు విస్తృత అవకాశాలను కల్పించిందని వివరించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో యువతే ప్రధాన శక్తి అని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతున్నారని, ఆ నమ్మకాన్నే ఈ వ్యాసం ప్రతిబింబిస్తోందని అన్నారు. దేశ నిర్మాణంలో యువత ఆకాంక్షలను నెరవేరుస్తూ, వారి శక్తి సామర్థ్యాలను సరైన దిశలో ఉపయోగించేందుకు గత 12 ఏళ్లుగా ప్రభుత్వం అనేక అవకాశాలను సృష్టించిందని మాండవీయ స్పష్టం చేశారు.

NSD

**INTERNATIONAL DAY OF YOGA**

ఈనెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా యోగా సంగమం పోర్టల్‌లో ఇప్పటి వరకు 1 లక్షా 70 వేల మందికి పైగా నిర్వాహకులు తమ కార్యక్రమాలను నమోదు చేసుకున్నార ని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ తెలిపిం ది. దేశవ్యాప్తంగా యోగా సందేశాన్ని విస్తరించడంలో వివిధ సంస్థలు , సంఘాల నుండి వస్తున్న స్పందనకు ఈ భాగస్వామ్యమే నిదర్శనమని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ కార్యక్రమంపై ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ స్పందిస్తూ ... యోగా అనేది ఆరోగ్యం ద్వారా ఐక్యతను చాటే ఒక గొప్ప వేడుకని అన్నారు. యోగాకు ప్రపంచ కేంద్రంగా ఉన్న భారతదేశ స్థానాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. యోగా ప్రయోజనాలు సమాజంలోని ప్రతి వర్గానికి అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

NSD

**HP-ROAD ACCIDENT**

హిమాచల్ ప్రదేశ్, చురా అసెంబ్లీ నియోజకవర్గంలోని జరిగిన ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. పుఖ్రి-మస్రూండ్ రోడ్డుపై బొలెరో వాహనం అదుపు తప్పి లోయలో పడిపోవడంతో ఈ ఘటన జరిగింది . మహల్ గ్రామానికి చెందిన వీరంతా కక్డోథాలో ఒక కార్యక్రమానికి హాజరై

తిరిగి వస్తుండగా తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి కారణమని చంబా ఎస్పీ విజయ్ సక్లానీ తెలిపారు.

NSD

**IMD**

ఈరోజు ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ బెంగాల్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో భారత వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. బీహార్, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

NSD

## WOMEN'S T20 WORLD CUP

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్-ఎ మ్యాచ్‌లో భారత జట్టు 95 పరుగుల తేడాతో నెదర్లాండ్స్ జట్టుపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 209 పరుగులు చేసింది.. నెదర్లాండ్స్ 114 పరుగులకే ఆలౌటైంది.

NSD

## CRICKET-INDIA-AFGHANISTAN

లక్నోలో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్‌లో భారత్ 170 పరుగుల తేడాతో ఆఫ్ఘనిస్తాన్‌పై విజయం సాధిం చింది, టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ ముందుగా ఫీల్డింగ్ ఎంచుకోగా, తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 49.5 ఓవర్లలో 402 పరుగుల చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్తాన్ 44.3 ఓవర్లలో 232 పరుగులు చేసింది. ఈ సిరీస్‌లో చివరి

మ్యాచ్ శనివారం చెన్నైలో జరగనుంది. అంతకుముందు ధర్మశాలలో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో గెలిచింది.

NSD

**NEELAM : SAPNA DP-II 18.06.2026**

**PM PARIS VISIT**

Prime Minister Narendra Modi is set to hold a series of high-level meetings with leading French business leaders in Paris today as part of efforts to deepen India-France economic and industrial cooperation. More from our correspondent.

**V/C MAHESH CHOPADE**

***The Prime Minister will begin discussions with Saint-Gobain Chairman and CEO Benoit Bazin, with talks expected to focus on green manufacturing and sustainable infrastructure. He is also scheduled to meet the CEO of Alstom to explore cooperation in smart mobility and rail modernization. In the technology sector, the Prime Minister will interact with Mistral AI Co-Founder and CEO Arthur Mensch on artificial intelligence, innovation and responsible AI governance. The meetings will conclude with CMA CGM Group Chairman and CEO Rodolphe Saadé, where discussions are expected on maritime trade, port modernization and resilient global supply chains. These engagements underline the growing economic partnership between India and France.***

**<><><>MAHESH CHOPADE/PARIS/MAIL/1021 HRS**

**NEELAM DP-I 18.06.2026**

**PM - SUBHASHITAM**

Prime Minister Narendra Modi today highlighted that wealth follows truthfulness, famefollows selfless service, knowledge follows constant practice, and wisdomfollows action. Sharing Sanskrit Subhashitam in a social media post, the Prime Minister noted that these values play a vital role in shaping individual character andcontributing to collective progress.

**<><>NITIKA/VISHNU/1021 HRS**

**NEELAM DP-I 18.06.2026**

**DAY PREZ - MP/ODISHA VISIT(EARLY)**

President Droupadi Murmu arrived in Indore this morning on a five-day

visit to Madhya Pradesh and was accorded a warm welcome at Devi Ahilyabai Holkar Airport by Chief Minister Mohan Yadav, Governor Mangubhai Patel and other senior leaders and officials.  President Murmu will attend a programme on the empowerment of tribal society through spiritual awakening at Betul in Madhya Pradesh.The President will attend an event marking International Sickle Cell Anaemia Day tomorrow.

On June 21, President Murmu will take part in International Yoga Day celebrations in Jabalpur. She will also attend the 36th convocation ceremony of Rani Durgavati University as the Chief Guest. Later, she will visit Kuno National Park before returning to New Delhi.

In view of the President's visit to Betul, District Collector Dr Saurabh Sanjay Sonawane has imposed certain restrictions as part of the security arrangements. These include a ban on drone operations today and restrictions on the movement of heavy vehicles.

**EINC/1104**

**NEELAM : SAPNA  DP-I  18.06.2026**

**HP-ROAD ACCIDENT**

In a horrific road accident last night in Chamba district of Himachal Pradesh, seven people lost their lives. All the deceased were residents of the same village, including three real brothers and a married couple. The victims comprised four men and three women.

The accident occurred near Mani Zero on the Pukhri-Masroond road in the Churah Assembly area, when a Bolero vehicle went out of control and plunged nearly 500 meters into a deep gorge. The impact was so severe that the vehicle was completely mangled, and all seven occupants died on the spot.

According to reports, all the victims, residents of Mahal village under Panchayat Kuthed, were returning home late at night after attendingan event in Kakdotha village when the accident occurred.

Police said the accident took place around 2 a.m. The driver reportedly lost control of the vehicle, which then veered off the road and fell into the gorge. Local residents rushed to the spot and began rescue operations, but the darkness and steep terrain made the task extremely difficult. Later, with the help of police and locals, all bodies were retrieved from the gorge.

Chamba Superintendent of Police Vijay Saklani confirmed the incident, stating that all the victims belonged to the same village and an investigation is underway. The bodies have been sent for post-mortem to a Government Medical College, Chamba.

Preliminary investigation suggests that the accident was caused due to loss of control of the vehicle. However, police are examining all possible angles.

**<>><>RITESH KAPOOR/SHIMLA/MAIL/1117 HRS**

**NEELAM DP-I 18.06.2026**

**MADAVIYA- ARTICLE**

Union Minister for Youth Affairs and Sports, Mansukh Mandaviya today said that over the past decade, India has steadily expanded opportunities for young people across education, skilling, entrepreneurship, sports, health, and civic participation. In an article published in a national daily, the Minister described the youth of the country as Amrit Peedhi, the generation that will lead the journey towards Viksit Bharat by 2047. He said that the article highlights Prime Minister Narendra Modi's firm belief that the youth will be the driving force behind Viksit Bharat. He added that the power of Yuva Shakti has been channelled over the last 12 years to create opportunities, foster aspirations, and contribute to nation-building.

**<><><> VISHNU/1056 HRS**

**NEELAM DP-I 18.06.2026**

**DELHI-CAMPS**

Delhi Chief Minister Rekha Gupta today inaugurated the three day Public Welfare Camps in New Delhi. The camp is inspired by Prime Minister Narendra Modi’s 12 Saal Vishwaas ke, Vikas ke, Jankalyan ke. Talking to the media after the inauguration, Ms Gupta said, the government has orgnised these camps at 42 locations across the national capital. She added that the citizens can access information and benefits related to various Central and Delhi Government schemes for which they are eligible.

**BYTE-REKHA GUPTA**

**https://x.com/ians_india/status/2067461674463113666?s=20**

The Chief Minister urged the residents of Delhi to visit their nearest public welfare camp and avail the facilities.

**SAKLEN/1101 HRS**

**NEELAM DP-I 18.06.2026**

**RAJNATH-YIL FOUNDATION STONE**

Defence Minister Rajnath Singh will lay the foundation stone for a ten thousand Tons Aluminium Extrusion Press at Yantra India Limited, Ordnance Factory, Ambajhari in Nagpur tomorrow. The proposed extrusion press will be a major national asset for the defence manufacturing sector. The press will strengthen the nation’s capability to produce large, high-strength and precision aluminium alloy extrusions to cater to the requirements of defence and aerospace sectors. Defence Ministry said that the project will help reduce dependence on imports of critical aluminium extruded components and support indigenous manufacturing under the Aatmanirbhar Bharat vision.

**<><>AMAN/RISHU/1111 HRS**

**NEELAM DP-I 18.06.2026**

**SHAH-HERITAGE**

Union Home Minister Amit Shah today said that the past 12 years of Prime Minister Narendra Modi’s government have been a golden era of the confluence of development and heritage. In a social media post, Mr Shah said that in these 12 years, the construction of Shri Ram Janmabhoomi Mandir, Kashi Vishwanath Corridor, and Ujjain Mahakal Lok took place, while world-class connectivity, infrastructure projects, and initiatives like Make in India have given unprecedented momentum to the country's development journey. The Minister also noted that the digitization of 1 crore records, the return of 668 ancient artifacts, the establishment of 11 tribal freedom struggle museums, and granting classical language status to 11 Indian languages clearly demonstrated that development and heritage are complementary to each other.

**SAKLEN/1120 HRS**

**IMD**

India Meteorological Department (IMD) has issued an orange colour warning for Heavy to Very Heavy Rainfall over parts of North East India and Sub-Himalayan West Bengal today. Heavy rainfall is also expected over Bihar, Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal for today. The Met

Department has forecast thunderstorms accompanied by lightning and gusty winds over Delhi, Haryana, Chandigarh, Punjab, Himachal Pradesh and Uttarakhand during the next two days.